సాక్షి
పల్నాడు
ఆదివారం । 7 । జనవరి । 2024



సరిహద్దు వద్ద తనిఖీలు

దాచేపల్లి: ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పొందుగల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద గురజాల డీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి తనిఖీలు చేపట్టారు.



రూ.2 లక్షల విరాళం

శావల్యాపురం: వినుకొండలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి కారుమంచికి చెందిన వుట్ల సుబ్బారావు కుటుంబ సభ్యులు రూ.2,01,116 విరాళం ఇచ్చారు.

చందన అలంకరణలో శ్రీవారు



సత్తెనపల్లి: ధనుర్మాసంను పురస్కరించుకొని పట్టణంలోని వడ్డవల్లి శ్రీరామాలయం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారిని చందనంతో అలంకరించారు. ఆదివారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 19395 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పెదకూరపాడు	రూ. 565/-	నరసరావుపేట	రూ. 735/-
గురజాల	రూ. 920/-	వినుకొండ	రూ. 1,075/-
మాచెర్ల	రూ.1,095/-	సత్తెనపల్లి	రూ. 950/-
చిలకలూరిపేట	రూ. 980/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన GCKC సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

07-01-2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

న్యూస్‌రీల్

గోదాదేవికి సారె సమర్పణ



తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రిపై నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా శనివారం గోదాదేవికి భక్తులు సారె సమర్పించారు. జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటచార్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనాలతో ధనుర్మాస మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. దానిలో భాగంగా శనివారం గోదాదేవికి భక్తులు సారె సమర్పించారని తెలిపారు. ఉదయం అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలియజేశారు.

జిల్లాలో 26 మంది ఎస్ఐల బదిలీలు

నగరంపాలెం: గుంటూరు జిల్లా పరిధిలోని 26 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న 11 మంది ఎస్ఐలకు కూడా పోస్టింగ్‌లు కల్పించారు.

నేడు తనికెళ్ల భరణికి జీవిత సాఫల్య పురస్కారం

అద్దంకి: పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ-2024 జీవిత సాఫల్య పురస్కారానికి నటుడు, కవి, సినీ, నాటక రచయిత, దర్శకుడు, నంది పురస్కార గ్రహీత తనికెళ్ల భరణిని ఎంపికచేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అద్దంకిలోని కామినేని కల్యాణ మండపంలో పురస్కార సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ట్రస్టు 2004లో ప్రారంభించి, లబ్ధప్రతిష్ఠులైన కవులు, కళాకారుల్ని సన్మానిస్తున్నామని తెలిపారు. పురస్కారం కింద రూ.20 వేలు, పట్టు వస్త్రాలను పురస్కార గ్రహీతకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా తిరుపతమ్మ మండల దీక్షలు ప్రారంభం



పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): ఓం శ్రీఅమ్మయే శరణం తిరుపతాంబ.. ఓం శ్రీస్వామియే శరణం గోపయ్య.. అన్న శరణుఘోషతో ఆలయం మార్మోగింది. పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి మండల దీక్షల మాలధారణ కార్యక్రమం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ముందుగా ఆలయ వేద పండితులు, అర్చకుల మంత్రోచ్ఛారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఆలయ అధికారుల సమక్షంలో ఆలయ అర్చకులు మాల వేసుకుని దీక్షధారణను ప్రారంభించారు. అర్చకులు వచ్చిన భక్తులకు మాలలు వేశారు. మండల దీక్షల స్వీకరణకు ఈ నెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. రోజూ ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మాలాధారణ ఉంటుందన్నారు. దీక్షాస్వాములకు ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన పాకల మాల్యాద్రి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్తలు కాకాని అలేఖ్య, బెజవాడ శ్రీనివాసరావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 522.80 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 27,538, ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- నకిలీ మందులపై పర్యవేక్షణ పెంచాం
- రాష్ట్రంలో తొలిసారిగా ఔషధ నియంత్రణశాఖ కార్యాలయాలు
- రూ.19.9 కోట్లు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- నరసరావుపేట, కావలిలలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన



నరసరావుపేటలో ఔషధ నియంత్ర జిల్లా శాఖ కార్యాలయం శంకుస్థాపనలో మంత్రి రజిని, జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి తదితరులు

నరసరావుపేట: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. నరసరావుపేట, కావలి పట్టణాల్లో రూ.1.14 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఔషధ నియంత్రణ శాఖ అధికారి కార్యాలయాల నిర్మాణానికి శనివారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలతో కలసి నరసరావుపేట నుంచి శంకుస్థాపన నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఔషధ నియంత్రణ శాఖను పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలోపేతం చేశారన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు రూ.19.9 కోట్లు మంజూరు చేశారన్నారు. గతంలో ఔషధ నియంత్రణ శాఖకు సొంత కార్యాలయాలు లేవన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. వీటిల్లో ఒక జేడీ, ముగ్గురు డీడీ, మూడు ఏడీ, 20 డ్రగ్ ఇన్‌స్పెక్టర్, రెండు డ్రగ్ కంట్రోల్ లేబొరేటరి భవనాలు ఉన్నాయని వెల్లడించారు. ఔషధ నియంత్రణ శాఖ మొత్తం వైద్య ఆరోగ్యశాఖకు ఆయుపట్టు లాంటిదని చెప్పారు. నకిలీ ఔషధాలు అరికట్టడం, మార్కెట్‌లో ఉన్న ఔషధాలను పరీక్షించడం, వాటి చలామణికి అనుమతి ఇవ్వడం, కాలం చెల్లిన మాత్రలు మార్కెట్‌లో లేకుండా చూడడం, ఇలాంటి కీలకమైనవన్నీ ఔషధ నియంత్రణ శాఖ పరిధిలోకి వస్తాయని చెప్పారు. సమస్యలు గుర్తించిన సీఎం జగన్ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2019 డిసెంబరులో 29 కార్యాలయాల ఏర్పాటుకు జీవో జారీ చేశారని గుర్తు చేశారు. ఏడాది కిందటనే మొత్తం 12 కార్యాలయాలు ప్రారంభించామని చెప్పారు. ఈ రోజు శంకుస్థాపన చేసుకుంటున్న కార్యాలయాల నిర్మాణాలు శరవేగంగా పూర్తిచేసి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ నూతన జిల్లా కేంద్రంలో ఒక్కటొక్కటిగా జిల్లా కార్యాలయాలు ఏర్పడుతున్నాయన్నారు. అందులో రూ.69లక్షల వ్యయంతో నిర్మించే ఔషధ నియంత్రణ కార్యాలయం మొదటిదని చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో సీఎం జగన్ ఎన్నో సంస్కరణలు తెచ్చి విప్లవాన్ని సృష్టించారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఔషధ నియంత్రణ శాఖ డైరెక్టర్ ఎంబీఆర్.ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరెడ్డి, జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దత్తి సునీత, ఏపీ డ్రగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కేపీ రంగారావు, ఏపీ ఎంఎస్ఐడీసీ పర్యవేక్షక ఇంజినీర్ వి.చిట్టిబాబు, పల్నాడు జిల్లా డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

ఓటు సురక్షితం...అపోహలు వీడుదాం

- అనుమానాలు నివృత్తి చేస్తున్న ఎన్నికల సిబ్బంది
- వీవీ ప్యాట్లతో అవగాహన కల్పిస్తున్న యంత్రాంగం



నందిగామలో వీవీ ప్యాట్ పై అవగాహన కల్పిస్తున్న జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు

సత్తెనపల్లి: ఓటు వేసిన వారిలో ఒకటే సందేహం .. తాను వేసిన ఓటు వాళ్లకే పడిందా, బటన్ ఒక చోట నొక్కితే మరొకరికి పడిందా, మన ప్రమేయం లేకుండా ఓట్లన్నీ గంప గుత్తగా ఏదో ఒక పార్టీకే పడిపోయాయా .. ఇలా వేసిన ఓటుపై ఓటర్లలో అనేక సందేహాలు ఏర్పడటం సర్వసాధారణమైంది. కొన్ని రాజకీయపార్టీలు అవగాహన లేక చేసే విమర్శల వల్ల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల పనితీరుపై అనేక అపోహలు కలుగుతు న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఓటు దుర్వినియోగం కాదని తెలియజెప్పే ప్రయత్నం చేస్తుంది ఎన్నికల కమిషన్.

వీవీ ప్యాట్లతో నివృత్తి

బ్యాలెట్ యూనిట్‌పై నచ్చిన అభ్యర్థికి ఓటు వేసిన వెంటనే పక్కనే ఉన్న ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రియిల్ (వీవీప్యాట్) సందేహాన్ని నివృత్తి చేస్తుంది. ఓటు వేసిన ఏడు సెకండ్ల వరకు వీవీ ప్యాట్‌లో ఎవరికి వేశామో ఆ నంబర్‌ను స్క్రీన్‌పై స్పష్టంగా నిర్ధారించి చూపిస్తుంది. ఒకరికి ఓటు వేస్తే వేరొకరికి వెళితే అక్కడే తేటతెల్లమైపోతుంది. ఇది నిర్ధారణ చేసుకొని ఓటరు బయటకు వెళ్లేందుకు వీవీప్యాట్ ఎంతో ఉప యోగపడుతుంది.

విస్తృత ప్రచారం

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరుపై విస్తృత ప్రచారం చేపట్టారు. జిల్లాలోని కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన మిషన్లను ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని నియోజవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నేతృత్వంలో వీవీ ప్యాట్, ఈవీఎంలను రోజుకొక పోలింగ్ స్టేషన్ వద్ద ఉంచి ప్రజలతో స్వయంగా పరీక్షించి నిర్ధారించేలా అవగాహన కల్పిస్తున్నారు. ఈ విధానానికి ప్రజల్లో మంచి స్పందన కనిపిస్తుందని అక్కడ ఉన్న బీఎల్వోలు చెబుతు న్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కట్టావారిపాలెం, కంటెపూడి కొమెరపూడి, నందిగామ, గుడిపూడి, లక్ష్మీపురం గ్రామాలలో ఓటర్లకు, బీఎల్ఏలకు, రాజకీయపార్టీల ప్రతినిధులకు ఎన్నికల డీటీ సుజాత, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ బోసుబాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, అధికారులు అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్ లో వచ్చే నెల ఆఖరి వరకు అవగాహన కల్పించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

లక్ష్యసాధనకు నిరంతర కృషి అవసరం

నరసరావుపేట: విద్యార్థిని, విద్యార్థులకు విషయాలు తెలుసుకోవాలనే తపనతోపాటు లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరమని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. శనివారం సాయంత్రం భువనచంద్ర టౌన్‌హాలులో విద్యాశాఖ ఆధ్వర్యంలో సమ్మేటివ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన తొమ్మిది, పదో తరగతి విద్యార్థులతో డే విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతం అనంతరం కలెక్టర్ పదోతరగతి తర్వాత ఉన్నత చదువులపై అవగాహన కల్పించారు. ఏఏ కోర్సులకు ఎలా ముందుకు వెళ్లాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల అభిప్రాయాలు, లక్ష్యాలను లిఖిత పూర్వకంగా తీసుకొన్నారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, గురజాల డీఆర్వో రమణకాంత్ మాట్లాడారు.

పింఛన్ పెంపు దేశానికే ఆదర్శం

- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- సత్తెనపల్లిలో అట్టహాసంగా పెన్షన్ పెంపుదల వారోత్సవ సభ



సత్తెనపల్లిలో రూ.3 వేలు పింఛన్ అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: అవ్వా, తాతల మోములో చిరునవ్వులు చిందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్మును రూ.3 వేలకు పెంచారని, ఇది దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం అట్టహాసంగా నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపుదల వారోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సభకు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పెన్షన్ కానుకను దశల వారీగా రూ.3 వేల వరకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు రెండు నెలల వరకు రూ.1,000 పెన్షన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా 39 లక్షల మందికి మాత్రమే అందించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.2,250కి పెంచారన్నారు. ఇచ్చిన హామీ మేరకు నాలుగు సంవత్సరాల్లో రూ.3 వేలకు పెంచి రాష్ట్ర వ్యాప్తంగా 66.34 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నారన్నారు. పల్నాడు జిల్లాలో కొత్తగా మంజూరైన వాటితో కలుపుకొని 2,84,109 మందికి ప్రతి నెలా రూ.84.85 కోట్ల చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో 40,615 మందికి ప్రతి నెలా రూ.12.09 కోట్లు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. సభలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, కౌన్సిలర్లు కుకుట్ల లక్ష్మి, కాకుమాను రవి, నాయకులు శిరిగిరి వెంకట్రావు, దేవరశెట్టి రవికుమార్, పెద్దింటి వెంకటేశ్వర్లు(చిట్టి), చుక్కా మోషే, మున్సిపల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒకరిపై ఆధారపడకుండా



నాది పట్టణంలోని 13వ వార్డు. నా భర్త చనిపోవడంతో ప్రభుత్వం వితంతు పింఛన్ మంజూరు చేసింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా ఒకటో తేదీన ఇస్తున్న పింఛన్‌తో ఒకరిపై ఆధారపడకుండా జీవనం సాగిస్తున్నా. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా.

-గంపా నాగేంద్రం, వితంతు.

చెప్పాడు .. చేశాడు



నాది పట్టణంలోని 24వ వార్డు. నేను వృద్ధాప్యంలోకి రావడంతో ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసింది. ఏటా రూ.250 చొప్పున పెంచుతూ ప్రస్తుతం రూ.3 వేలు ఇస్తున్నారు. ఎన్నికల సమయంలో జగన్ చెప్పారు. అదే చేశారు.

-కటకం వెంకటేశ్వర్లు, వృద్ధుడు

రూ.మూడు వేలు పింఛన్ ఘనత జగనన్నదే

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



నమూనా చెక్కు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వా, తాతలు, వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారం దశల వారీగా పెంచి కొత్త సంవత్సరం కానుకగా రూ.మూడు వేలు అందించటం శుభపరిణామమని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నెహ్రూనగర్‌లో వీవీఎస్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశానికి వేలాది మంది పింఛన్‌దారులు హాజరయ్యారు. పిన్నెల్లి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎప్పుడూ పేద వర్గాల విషయంలో రాజీపడరని అన్నారు. గత సీఎం చంద్రబాబుకు నిరుపేదలకు మేలు చేయాలన్న ఆలోచన ఎన్నడూ రాలేదన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇవాళ జగనన్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మాచర్ల పట్టణంలో 6541 మంది లబ్ధిదారులకు పింఛన్ అందుతుందని చెప్పారు. ఇప్పటికే రూ.2వేల కోట్లతో నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. చంద్రబాబు చెప్పే మోసపూరితమైన హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పిఆర్కేతోపాటు పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మండ్లి పెద మల్లు స్వామి, కౌన్సిలర్లు రామాంజిరెడ్డి, మస్తాన్, సుభాని, మదార్‌సాహెబ్, మాచర్ల సుందరరావు, మందా సంతోష్, అల్లి జీవన్, బత్తిన వేణు, ఎం శ్రీను, శంకర్, సిద్దయ్య యాదవ్, పిచ్చయ్య, చందూ గౌడ్, వేల్పుల గురవయ్య, పోలా శ్రీను, రాష్ట్ర డైరెక్టర్లు ఉప్పలపాటి జాని, బూదాల మరియమ్మ, అనంతరావమ్మ, మాజీ కౌన్సిలర్ వేముల కల్యాణి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, లాయర్ జీవీ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు, పింఛన్‌దారులు పీఆర్కేకు స్వాగతం పలికారు. ఆయా పాఠశాల విద్యార్థులు నవరత్నాలు, అమ్మ ఒడి పథకాలపై ప్రదర్శించిన నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి.

ఇంటికే ఆరోగ్యం – జగనన్నతో సాకారం
బజరంగ్ జగన్నామ
సంక్షేమ సంగమం
ఒకే శిబిరంలో...
1. మీ గుండె పదిలం
2. దివ్యాంగ దర్శిని
3. బజరంగ్ నేత్ర జ్యోతి &
4. ఫిజియోథెరపి సేవలు



నేడే 07 జనవరి, 2024 (ఆదివారం)
ఉ॥ 8.00 గం॥ల నుండి పొన్నూరు మండలం
బ్రాహ్మణ కోడూరు & జూపూడి
అంబటి మురళీకృష్ణ
బజరంగ్ ఫౌండేషన్, గుంటూరు
(A Corporate's Apparatus for Social Engineering)

హెడ్ కానిస్టేబుల్ కుమారుడికి ఉద్యోగ నియామకం

నియామక పత్రం అందజేసిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: కారుణ్య నియామకంలో ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని, అంకితభావంతో పనిచేస్తూ, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో అభివృద్ధి సాధించాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యుల వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ 2021 మే 25న అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. కారుణ్య నియామకంలో భాగంగా ఆయన కుమారుడు ఏ.జ్ఞానజస్వంత్‌కు జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామకపు ఉత్తర్వులు జిల్లా ఎస్పీ శనివారం తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్పీకి జస్వంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, ఏఏవో కేవీడీ రామారావు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

మందలిస్తే మర్డర్ చేశాడు

- క్రిష్టియన్‌పాలెంలో హత్య
- నిద్రిస్తున్న వ్యక్తిపై రాడ్‌తో దాడి
- పనికి వెళ్లమన్నందుకు పెంచుకున్న కక్ష
- నిందితుడు అన్న కొడుకు

నరసరావుపేటటౌన్: చెడు వ్యసనాలు మానుకొని పనికి వెళ్లాలని మందలించడంతో కక్ష పెంచుకొని సొంత బాబాయిని హత్య చేశాడు. ఈ సంఘటన పట్టణంలోని క్రిష్టియన్‌పాలెంలో శనివారం చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. క్రిష్టియన్‌పాలెంకు చెందిన రేపూడి రాజు(55) అదే ప్రాంతంలో గేదెల వ్యాపారం చేస్తుంటాడు. మధ్యాహ్నం భోజనం చేసి ఇంటి వరండాలో నిద్రించాడు. భార్య కోటేశ్వరమ్మ ఇంటి లోపల నిద్రించింది. సుమారు 4 గంటల సమయంలో ఆమె నిద్రలేచి చూడగా మంచంపై భర్త రాజు రక్తపు మడుగులో విగత జీవిగా పడిఉన్నాడు. సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ భాస్కర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి మెడపై బలమైన గాయాలు ఉండటాన్ని గమనించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు రేపూడి రాజు (ఫైల్)



రాజు మృతదేహం

మృతుడి అన్న కొడుకే నిందితుడు

పట్టపగలు నిద్రిస్తున్న రాజు హత్యకు గురికావడంపై విచారణ చేపట్టిన పోలీసులు కుటుంబ సభ్యులను అనుమానించారు. వారిని విచారించారు. మృతుడి పెద్ద అన్న దేవదానం కుమారుడు కల్యాణ్ హత్య చేసినట్లు నిర్ధారించారు. కల్యాణ్ రాడ్‌బెండింగ్ పనులు చేస్తుండేవాడు. చెడు వ్యసనాలకు బానిసై కొన్ని నెలలుగా ఖాళీగా తిరుగుతున్నాడు. బాబాయి అయిన రాజు పలుమార్లు మందలించాడు. దీంతో కక్ష పెంచుకున్న కల్యాణ్ గాఢనిద్రలో ఉన్న రాజుపై ఇనుప రాడ్‌తో దాడి చేసి హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది.

పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రధాన ధ్యేయం

- జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- భవన నిర్మాణాలు పరిశీలన

నరసరావుపేట: పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏఆర్ గార్డు సిబ్బంది కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న కట్టడాలను త్వరగా పూర్తిచేసి సిబ్బందికి అందజేయాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు పర్యవేక్షణలో ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ ఆధ్వర్యంలో ఏఆర్ సెంట్రీ పోస్ట్, సిబ్బంది విశ్రాంతి కోసం ప్రత్యేక గది, క్షవరశాల గదుల నిర్మాణం చేపట్టారు. శనివారం వాటిని ఎస్పీ పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి సరైన సౌకర్యాలు కల్పించినట్లయితే వారు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ ఉద్దేశంతోనే సిబ్బందికి సబ్సిడీతో కూడిన భోజనశాల, నిత్యావసర సరుకుల క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా తమ విధులు నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో సిబ్బందికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

పోలీసు శాఖకు ద్విచక్ర వాహనాలు వితరణ

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా సుమారు రూ.3లక్షల విలువ చేసే మూడు హీరో కంపెనీకి చెందిన గ్లామర్ ద్విచక్ర వాహనాలను హీరో మోటో కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ జిల్లా పోలీసు శాఖకు వితరణగా అందజేసింది. వాటిని జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఇదే కంపెనీ గతేడాది ఫిబ్రవరి 20న 20 వాహనాలు అందజేసింది. ఎంటీఆర్ఐ రమణారెడ్డి, ఎస్బీ సీఐ ప్రభాకర్ పాల్గొన్నారు.

12 నుంచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

ఈపూరు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతీయస్థాయి కబడ్డీ పోటీలు మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్ల గ్రామంలో ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. 32వ రైతు మిత్ర జాతీయస్థాయి కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్‌కు రూ.7.50లక్షల నగదు బహుమతులు ఉన్నట్లు పేర్కొన్నారు. పోటీలు డే అండ్ నైట్, ఓపెన్, నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో ఉంటాయని వారు తెలిపారు.

పత్రికా ప్రకటన

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని విప్పర్లపల్లి రెవెన్యూ గ్రామం నందు గల ఈనాం భూములను రైత్వారీ పట్టా భూములుగా మార్పు చేయు సందర్భంలో ఈనాం ఎబాలిషన్ ఆక్ట్ 1956 నందు పొందుపరచబడిన అంశములను పరిగణలోనికి తీసుకొని, విప్పర్లపల్లి గ్రామం నందలి భూములకు సర్వే జరిగిన పిదప రొంపిచర్ల మండల తహశీల్దారు వారు, గ్రామ పెద్దలు, ఈనాందార్లు మరియు సంబంధిత సాగు దార్ల యొక్క సమక్షంలో ది.15-07-2023న గ్రామ సభను నిర్వహించి వారి అనుభవంలో గల భూముల యొక్క వివరములు అనగా సర్వే నెం. మరియు విస్తీర్ణములతో కూడిన ఫారం-V నోటీసును సాగు దార్లకు వ్యక్తిగతంగా ఇవ్వడం జరిగింది. రైత్వారీ పట్టాలు మంజూరు చేయు సందర్భంలో సంబంధిత అనుభవదారులు మరియు గుర్తించబడిన ఈనాందార్లు వారికి ఇచ్చిన ఫారం-V నందు పొందుపరచబడిన వివరములలో అభ్యంతరములు ఏమైనా ఉన్న యెడల మరియు ఇంకా ఎవరైనా ఈనాందార్లు /అనుభవదారులు వున్న యెడల ఈ సాగు భూములకు సంబంధించి ఏ విధమైన అభ్యంతరములైనను ఈ పత్రికా ప్రకటన జారీ చేసినప్పటి నుండి 15 రోజుల లోపల వారి యొక్క అభ్యంతరములను రాతపూర్వకంగా సంబంధిత ధ్రువపత్రములను జత పరిచి శ్రీయుత తహశీల్దారు రొంపిచర్ల కార్యాలయమునకు పనివేళలో స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని పంపవలసినదిగా కోరుచున్నాము. లేనిచో ఈనాం ఎబాలిషన్ ఆక్ట్ 1956 నందు పొందుపరచబడిన అంశములను పరిగణలోనికి తీసుకొని తదుపరి చర్యలు తీసుకొనబడునని ఈ పత్రికా ప్రకటన ద్వారా అందరికి తెలియపరచడమైనది.

ఇట్లు, శ్రీయుత తహశీల్దారు వారు, రొంపిచర్ల

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ Maruthi Ertiga VDI Smart hybrid 1248cc, Model 2017 Vehicle no: AP03CC4721 Narasaraopeet Branch, Cell: 9160486008, 8754491626

■ honda amage 1. 2vxmt 1198cc, Model 2017 Vehicle no: AP07DK0738 Narasaraopeet Branch, Cell: 9160486008, 8754491626

EDUCATION

COACHING

■ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) ఉత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ బ్యాచ్‌స్ చెప్పబడును. సంప్ర: శ్రీవిద్య ఇన్‌స్టిట్యూట్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

SPOKEN ENGLISH

■ ఇంగ్లీషు 60రోజులలో 80గంటలలో ఆఫ్/ఆన్‌లైన్ క్లాసుల వాట్సప్ ద్వారా మాట్లాడుటకు. రేపటి నుండి 5రోజుల ఫ్రీక్లాసులకు రండి. ప్రాంతీయ 10/4 అరండల్‌పేట, మాటల్‌ఫార్మ్ వాలీ. GNT 9440539029

REAL ESTATE

■ గుంటూరు ACME స్కూల్ దగ్గర 122చ॥గ॥ల ఫుల్ ఫినిష్డ్ ఇండిపెండెంట్ హౌసులు అమ్మకమునకు కలవు. లోను సదుపాయం కలదు. 7396704509, 7989688751

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్లాట్లు అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281494079

FLAT FOR SALE

■ ఇన్నర్‌రింగ్‌రోడ్, ఫేస్-2, 3BHK ప్రీమియం ఫ్లాట్ Ac, Geyser, చిమ్నీ, క్వాలిటీ ఫర్నిచర్స్, 5ఫ్లోర్ 2143Sft, 96లక్షలకు కలదు. 8466827345, 8877668869

■ ఇన్నర్‌రింగ్‌రోడ్, ఫేస్-1, కమర్షియల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ 25వేలు నుంచి 45వేలు అద్దె వస్తున్న, Sft Cost: 3999/- బ్యాంక్‌లోన్ కలదు. 9949575888

■ 10సం॥ల రెంటల్ అగ్రిమెంట్ ఫ్లాట్స్ 2BHK & 3BHK ఫ్లాట్స్ కలవు. 80% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. IRR ఫేస్-1, అమరావతి టిఫిన్స్ దగ్గర, గుంటూరు. 9701486924

■ 2 BHK, 3 BHK అపార్ట్‌మెంట్లు అందుబాటు ధరలో అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ క్లబ్ హౌస్ గార్డెన్ కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

■ 1860 SFT, West Facing 3 BHK flat with one Covered Car Parking in Amaravathi Enclave, Road No. 12 Extension, Syamala Nagar, Guntur. 9246549775, 8008001972

HOUSE FOR SALE

■ ఇండిపెండెంట్ హౌస్, గోరంట్ల, యాదవుల దొంకలో 2BHK, 205 గజాలు, 1500 Sft త్వరలో ప్రారంభం, బుకింగ్స్ జరుగుచున్నవి. Rate: 99 లక్షలు ✆ 9502168948

■ House for sale Nallapadu Housing board colony, high no: 111, 316 yards west face, Contact: 94402 47076

■ గుంటూరు పండరీపురంలో 200 గజాల బిల్డింగ్ 3 కోట్ల విలువగలది కొన్ని కారణాలవల్ల 1.25 కోటికి అమ్మబడును. సంప్ర: 7013470388

PLOT FOR SALE

■ లాం, తాడికొండరోడ్‌లో మెయిన్ రోడ్‌కి దగ్గరలో CRDA అప్రూవ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్ 17K to 22K కలవు. బ్యాంక్ లోన్ కలదు. 9949575888, 9866944383

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో సెకండ్ ఫేస్ శ్రీరామ్ నగర్, 10వ లైన్‌లో తూర్పు ఫేస్ కలిగిన 400 గజాలు(44×82) స్థలం అమ్మబడును. సంప్ర: 6305874799

■ గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, రైల్వే గేట్ దగ్గరలో 100గజాల ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. సంప్ర: 9160609114

■ గుంటూరు శివారు నల్లపాడు నుంచి చిలకలూరిపేట NH-16హైవే వెళ్ళే బైపాస్ రోడ్డులో (అంకిరెడ్డిపాలెం పంచాయితీ) 30సెంట్లు పంట పొలము అమ్మకమునకు కలదు. 9390011971, 9398242802

■ రాజధాని అమరావతి సమీపంలో తాడికొండ అడ్డ రోడ్డు దగ్గర CRDA అనుమతి కలిగిన కొత్త వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 9949342563

■ గుంటూరు నరసరావుపేట రోడ్డుకు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డు నుండి అర కిలోమీటర్ దూరంలో అభినందన రోడ్డుకు దగ్గరలో 504 చ॥గ॥ స్థలం అమ్మకం. 9052365959

■ గుంటూరు 5వేలు నుండి కాజా 12 వేలు, కంతేరు 6 వేలు, మేడికొండూరు 6 వేలు, HYD 5వేలు, నుండి అప్రూవల్ ప్లాట్స్ అద్దంకి దగ్గర 100 ఎ॥ 4సం॥ మొక్కలు 22 సెంట్లు 96 శ్రీగంధం మొక్కలు 6.5 లక్షలు. ✆ 93904 51999

■ విజయవాడ - మచిలీపట్నం 6 లైన్ల హైవే కంకిపాడు జోన్‌లో హరివిల్లు వారి 40 ఎకరాల CRDA అప్రూవ్ ప్రాజెక్ట్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్, హౌసెస్, క్లబ్‌హౌస్ స్విమ్మింగ్‌పూల్. 80% లోన్‌తో ✆ 94914 75797

OLD BUILDING

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పడగొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర: 9703290782, 9700442419

LEASE/ SALE

■ తెనాలి, బుర్రిపాలెం రోడ్‌లో గుప్తాలక్ష్మి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రశాంత్ మానసిక వికలాంగుల మొత్తంగా / విడివిడిగా అమ్మకం/ అద్దెకు. 9440220551, 8500514024

TOLET

■ గుంటూరు బ్రాడీపేటలో అధునాతన వసతులతో 40రూములు గల హాస్టల్ భవనము with attached bathrooms గల భవనము అద్దెకు కలదు. 8885133399

■ గుంటూరు, డొంకరోడ్డు, వల్లూరి వారి తోట,9/2, H.No: 32-9-533/1 డబుల్ B/R, 2nd floor అద్దెకుకలదు. అద్దె:7500 PM మంచినీరు+బోరు ✆8297941638

■ కమర్షియల్ అద్దెకు:గుంటూరు కొత్తపేటలో బోసుబొమ్మ సెంటర్‌లో 900 Sft గ్రౌండ్‌ఫ్లోర్ బిల్డింగ్ క్లినిక్‌లు, మెడికల్ స్టోర్స్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్‌కు, సర్జికల్ షాప్స్‌కు సంప్ర: 92464 80440

TOLET COMMERCIAL

■ పొన్నూరులోని Kotak Mahindra కింద గల సెల్లార్‌లో అన్ని వసతులతో కూడిన Tea-Bar Cafe లీజుకి ఇవ్వబడును. 9866578884, 9177992284

■ Commercial building for rent hospitals, banks & offices, 3/1, arundelpet, near railway station, guntur. 9515224526

■ గుంటూరు సిటీ, పాతగుంటూరులోని అంజనేయస్వామి గుడిదగ్గర 250 Sq Yd (2000Sq ft) కమర్షియల్ స్పేస్ పార్కింగ్‌తో లీజుకు (or) అద్దెకు కలదు బ్యాంక్స్,ఆఫీసులకు ప్రాధాన్యత ✆7569767677

SERVICES

BUSINESS OFFER

■ పెట్టుబడి లేకుండా రియల్‌ఎస్టేట్‌లో వర్క్ చేస్తూ మంచి ఆదాయం సంపాదించుకునే అద్భుతమైన అవకాశం. అందరు అర్హులే, అనుభవం లేని వారికి ట్రైనింగ్ ఇవ్వబడును. 9603729554

■ 18-28 సం॥ల యువతీ యువకులకు RS 49 K నెల్లు పెట్టుబడిలేకుండా ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీస్‌-ట్రైనింగ్+వైఫై సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్వీస్ సంస్థ WWI-Hyd. Ph: 9908743603

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 8810515624, 8800496710

■ We are Ready to Invest Long Term Projects All over the world: + 91 8754609650

BOREWELLS

■ విజయలక్ష్మీ బోర్స్ 4-1/2,6-1/2,7"& 8" అంగుళం బోర్లు & ఫ్లషింగ్ నవీనమైన ధరలకు వేయబడును. సంప్ర: పరిపూర్ణమాల్ ఎదురుగా, L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

CHANGE OF NAME

■ I, VIPPARLA SREENIVASARAO (Old Name), S/o VIPPARLA KOTESWARA RAO, resident of Flat No 201, Sai Soundarya Apartment 1st Lane, Chuttigunta Centre, Lalpuram Road, Guntur, Andhra Pradesh - 522 004. I have changed my name as VIPPARLA SRINIVASARAO (New Name), S/o VIPPARLA KOTESWARARAO. Hereafter my name is known as VIPPARLA SRINIVASRAO (New Name), S/o VIPPARLA KOTESWARARAO.

FOR SALE

■ గుంటూరు కంపెనీ అమ్మకం. ఇడ్లీ రవ్వ, రాగిపిండి, బియ్యపుపిండి మెషిన్‌తో పాటు రన్నింగ్‌లో ఉన్న పరిశ్రమ అమ్మకం. ✆ 93921 50385.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో లాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ. లావర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. 8978672824, 9848131213

TOURS & TRAVELS

■ నర్మదా నది పుష్కర యాత్ర 03.05.2024, 4 రోజులు ఉజ్జయిని, ఓంకారేశ్వరం, మహంకాళి శక్తి పీఠం టికెట్ ఒక్కొంటికి 5000/- ST ట్రావెల్స్. 98858 53240

వధువు కావలెను

■ కాపు 35సం॥, డైవర్సీ, ప్రైవేటు జాబ్, 35 వేలు జీతం, ఏ బాదరబందీలేని వరునికి కుల కట్టు ప్రసక్తి పిల్లలులేని చదువుకున్న అందమైన వధువు కావలెను. సంప్ర: 9441275534

WANTED

■ గాయత్రి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు MLT ల్యాబ్ టెక్నీషియన్స్, ANM, GNM నర్సులు, రిసెప్షనిస్ట్‌లు, PROలు, కావలెను. ఓల్డ్ క్లబ్ రోడ్, గుంటూరు. 8008999100

■ గుంటూరు అమ్మ ప్రాణవాయు గ్రూప్ ఆఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఏఎన్ఎం, జిఎన్ఎం, నర్సులు, కాంపౌండర్లు, బి.ఫార్మసీ, ఫార్మ్-డి చదివిన వారు కావలెను. ✆ 9573399265

■ సువర్ణభూమిలో పనిచేయుటకు ఎంప్లాయిస్ M/F కావలెను. జీతం:18,500-27000/- వరకు అర్హత: 10th-డిగ్రీ, అడ్రస్: అరండల్‌పేట, 9/3, గుంటూరు. ✆ 9550683111, 7095889688

■ గుంటూరు ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీ మంగళగిరి, తెనాలి, పొన్నూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, అమరావతి బ్రాంచీల యందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత:డిగ్రీ, వయస్సు28లోపు ✆ 8978855899

■ గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సివిల్ ఇంజనీర్ కావలెను. ✆ 7989281127

■ ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన క్యాషియర్స్, రిసెప్షనిస్ట్, రెస్టారెంట్ స్టీవార్డ్స్ కావలెను. ✆ 9397119355, 9676254455

■ Wanted Female Record Assistants Cum Computer Operators Qualification Any Degree/B.Tech, Salary: 9000/- to 10,000/- Master Minds, Guntur. Cont: 9100024059

■ గుంటూరు VR ఏజెన్సీస్ లేడీ టెలికాలర్స్ కావలెను. 10 నుండి డిగ్రీ, జీతం: 7000 నుండి 15000 టైం.9.30 నుండి 5.30 నం॥ 9014663417

■ Aditya Competitions 2/1 Brodipet, Guntur Require Receptionist (M/F) Qua: Inter / Degree. Cont: 9110588864

■ Wanted Arithemetic Reasoning, English, GK Faculty Female Receptionist & DTP Operator, Bhargava Ram Institute of Competitions, 2/1, Brodipet, Guntur. Ph: 9948104082

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల ట్రూ రెసిడెన్సీ లాడ్జి నందు మేనేజర్ పని చేయుటకు కావలెను. లోకల్ వారికి మాత్రమే, జీతం: 12,000/- సంప్ర: 7794946666

■ కావలెను. Physical Education Teacher (P.E.T) మరియు డ్రైవర్స్ కావలెను. (హెవీ/లైట్) సంప్ర: Montessori E.M School, GNT. Ph: 8121400100

■ తెనాలిలోని ప్రముఖ సుజికీ షోరూం నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలింగ్ మరియు బ్యాక్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. అర్హత: డిగ్రీ, అనుభవమును బట్టి జీతం. 6301219998

■ గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు Adobe Photo shop తెలిసిన యువతులు కావలెను. సంప్ర: ✆7893811199, 9703897878

■ ప్రముఖ ఫ్యాన్స్ తయారీ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. వయస్సు, క్వాలిఫికేషన్ పట్టింపు లేదు.✆6305370729, 8977194989

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926

■ నిరుద్యోగ యువతీ, యువకులకు AP skill development Corporation ఆధ్వర్యంలో MS Office, Tally లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం. Cont: 85200 55679

■ గుంటూరు హోమ్‌హెల్త్‌కేర్‌సర్వీస్, శ్రీ మంతుల ఇళ్లలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ,మగ స్టాఫ్ కావలెను. జీతం:15000/- to 25,000/- ఫ్రీ ఫుడ్ +రూమ్. 8010999180, 8121273465

■ గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ ANM, GNM, నర్సింగ్ స్టాఫ్ మరియు 10th పాస్ అయిన వార్డ్‌బాయ్స్ కావలెను. సంప్ర: 93921 92213

■ సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. మమత మెడికల్స్ Govt. హాస్పిటల్ వద్ద గుంటూరు. సంప్ర: 9849478518, 9346560016

■ ప్రముఖ కంపెనీ నందు యువతీ/యువకులకు పర్మినెంట్ జాబ్స్ కలవు. అర్హత: 7th -డిగ్రీ, జీతం : 12,000-25,000/- సంప్రదించండి. 9440817759, 9491607658

■ పొత్తూరు దగ్గరలోని స్పిన్నింగ్‌మిల్ నందు 12 గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ కావలెను. అర్హత: 10th ఆపైన, వయసు 50 సం॥లోపు. సంప్ర: 99121 38781

■ తెనాలిలోని సన్‌రైజ్ కార్ వాష్ & కార్ డీటైల్స్ నందు పనిచేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను. జీతం: 8000-12000 వరకు సంప్ర: 9490250857, 9160909799

■ Wanted girls aged 18-24years to work as Sales girls in a jewellery SHowroom, Uttam Jewellers, Main Road, Fruit Market, Lalapet Guntur. Cont: 9700311201

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రం హోమ్, కాంట్- ఇన్సెంటివ్ +కమీషన్, నో ఎగ్జామ్, ఐఆర్‌డీఏ జాబ్ ఫ్రీ. 9949839400

■ నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్ కావలెను. ఆహ్లాద హాస్పిటల్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 0863-2225105, 9063732853

■ బార్ & రెస్టారెంట్లో F/T, P/T పనిచేయుటకు వెయిటర్లు, సప్లయర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. రూం+భోజన వసతి కలదు.✆9573271161, 8143198968

■ గుంటూరు సిటీ చుట్టు ప్రక్కల పనిచేయుటకు 45సం॥లోపు పురుష సెక్యూరిటీ గార్డ్స్ అర్జంట్‌గా కావలెను. అర్హత: 10వ తరగతి PF, ESI సౌకర్యం కలదు. 9059662297, 9177744228

■ ఇంటివద్ద వంటపని చేయుటకు ఏ బాదరబందీ లేని మనిషి విజయవాడ సమీపంలోని తాడేపల్లిలో కావలెను. జీతం: 20,000/- ఉండటానికి వసతితో జిల్లా ఇవ్వబడును. ✆ 87900 34402

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ + టూర్స్ కలవు. ✆ 81869 39193 / 92477 33017

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 82814 52828

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల వయస్సు గల వారు ఇన్ఛార్జ్ కొరకు, టెలికాలర్స్/ఆడిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ విజయవాడ. ✆ 92814 52830, 92814 52840

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 77025 18530.

■ చీరాల సాల్మన్ డెంటల్ హాస్పిటల్‌లో ట్రైనీస్‌గా పనిచేయుటకు అనుభవం కలిగిన వారు కావలెను. స్త్రీ (Or) పు జీతం 8 వేలు ఉ. 9.30 నుండి సా॥ 5 వరకు ✆ 83742 44663, 89785 35758

■ మార్టూరు బాపట్లజిల్లా శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ (CBSE) నందు అనుభవం కలిగిన టీచర్స్ B.A M.A ఇంగ్లీష్-1 హాస్టల్ వార్డెన్ (మగ) (ఆడ)-2 నర్స్ 1 సెక్యూరిటీ-2 సైకాలజిస్ట్-1 కంప్యూటర్-1 ఆఫీస్ అసిస్టెంట్-1 అర్జంట్‌గా కావలెను. ✆ 85001 44199

■ నరసరావుపేట, యలమంద టెక్స్ ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్వైజర్స్, గార్డులు కావలెను డ్యూటీ. 12, 8గం, జీతం: 11,000/-, 10,500/- ESI, PF, ఇన్సెంటివ్స్ ✆ 73866 88787

■ చిలకలూరిపేట మునిసిపాలిటీలో బాటా ACEలు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్లు కావలెను. సంప్రదించండి ✆ 89779 37517, 89781 11397

■ సూపర్‌వైజర్స్ కావలెను. దర్శనరం మునిసిపాలిటీ (Clap programme) నందు చెత్త సేకరణ ఆటోలను పర్యవేక్షించేందుకు అనుభవం గలవారు కావలెను. ✆ 89779 37517, 89781 11397

■ తెనాలి దగ్గర మగ్గాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డులు కావలెను జీతం 13 వేలు క్యాంటీన్ సదుపాయం, బోనస్ & పీఫ్ ఇఫ్ కలదు జీసం 10th చదివి (సెక్యూరిటీ అనుభవం) ఉండాలి. ✆ 98489 77496, 92980 11777

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్-3, హెల్పర్స్-5, 30సం॥లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ను చూసుకొనుటకు ICU Expe. Certified నర్సులు (GNM, B.Sc నర్సింగ్) వారు కావలెను. వం+భో+ జీతం కాల్ / వాట్సాప్ ✆ 98850 25559, 98853 99999

■ కొద్ది అనుభవం గల సేల్స్ ఇంజినీర్స్ / ఎగ్జిక్యూటివ్స్ ప్రముఖ ఎంటర్‌ప్రైజస్ కంపెనీ నందు పని చేయుటకు కావలెను. సంప్ర: 98481 13083, Mail: coastguru@gmail.com

■ అన్ని మండలాల్లో అగ్రికల్చర్ ఫీల్డ్ వర్క్ కొరకు ఫీల్డ్ స్టాఫ్-2 (జీతం : 15 వేలు+ఇన్సెంటివ్ 1500) & జిల్లా ఇంచార్జ్ - 2 (జీతం : 18 వేలు + ఇన్సెంటివ్ 2 వేలు), సెల్ : 95428 97859.

■ తెనాలిలో పేద విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్ చెప్పుటానికి అనుభవం కలిగిన పార్ట్‌టైమ్ ట్యూషన్ టీచర్స్ కావలెను. (LKG to 5th క్లాస్) Inter Students కి కూడా అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం కలదు. వివరాలకు సం॥ ✆ 96666 66958.

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్. 9391098931, 9246585901

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k Ph: 9640648899/ 9640528899

పంజాబ్ నేషనల్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లి వారి వీధి, జేసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 0866-2571633, 2571634, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ అచ్యుత నరేంద్రకుమార్, శ్రీమతి అచ్యుత నాగమణి, శ్రీ అచ్యుత ధర్మతేజ మరియు శ్రీ అచ్యుత భాను ఉదయకిరణ్ (ఖాతా నెం.18956015000703, 18956415000162 & 18956415001847)

ఫ్లాటు నెం.30, ఎల్ టి నగర్, కేసనపల్లి, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601. బ్రాంచ్ ఆఫీస్ : నరసరావుపేట, గుంటూరు జిల్లా - (189510)
డిమాండ్ నోటీసు తేది : 13-06-2023 ప్రకారం తేది.30-12-2023 నాటికి బకాయి రూ.14,33,780/- (అక్షరాల పద్నాలుగు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే) మరియు తేది.31-12-2023 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది: 23-08-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 14-02-2024, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/-

ఇ-వేలం తేది, సమయం: 15-02-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎండి)
దాక్యుమెంట్ నెం.2236/2014, తేది.19.03.2014 మరియు ఎమ్ఓడి దాక్యుమెంట్ నెం.4051/2014, తేది.06-06-2014 ప్రకారం శ్రీ ఎ.నరేంద్ర కుమార్ గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, నరసరావుపేట యస్ఆర్ఓ, నరసరావుపేట రెవెన్యూ గ్రామం, కేసనపల్లి గ్రామం, డి.నెం.. 301/డి, 302/2సి2, 302/2ఎ2, 302/1ఎ, 307/2ఎ ల వద్ద 100.83 చ.గ.లు లేదా 84.30 చ.మీ.లు విస్తీర్ణం గల భూమి నందు క్రింద మరియు మొదటి అంతస్థులతో గల ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్తికు హద్దులు : తూర్పు : 30 అడుగులు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.23, ఉత్తరం : ప్లాటు నెం.31, దక్షిణం : ప్లాటు నెం.29. లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.221758, 80.074173	రూ. 26.00 లక్షలు	రూ. 2.60 లక్షలు

2) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీమతి మద్దుకూరి శాంతకుమారి, భర్త: సత్యనారాయణ, (ఖాతా నెం.585800930000013, 585800RF00000019)

11-6-9/18, సహోదయ నగర్, యక్కూరు రోడ్, నరసరావుపేట, గుంటూరు-522601 బ్రాంచ్ ఆఫీస్ : నరసరావుపేట - (585800)
డిమాండ్ నోటీసు తేది : 15-05-2023 ప్రకారం తేది.31-12-2023 నాటికి బకాయి రూ.2,59,636.45 పై. (అక్షరాల రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) మరియు తేది.01-01-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది: 23-08-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 14-02-2024, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/-

ఇ-వేలం తేది, సమయం: 15-02-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎండి)
అమ్మకం దస్తావేజు నెం.9483/2011, తేది : 06.06.2011 ప్రకారం శ్రీమతి మద్దుకూరి శాంతకుమారి గారి పేరున గల ఆస్తి : షెడ్యూలు "ఏ" : ఆస్తి : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట రెవెన్యూ ఏరియా, రావిపాడు రోడ్డు, నరసరావుపేట గ్రామం, డి.నెం.516/సి1 వద్ద ఎ.0.35 సెంట్లు, డి.నెం.518/సి వద్ద ఎ.1.81 సెంట్లు మొత్తం ఎ.2.16 సెంట్లు విస్తీర్ణం దానియందలి 1456 చ.గ.లు లేదా దానికి సమానమైన 1217.21 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : గంగూరి భిక్షమయ్య గారి మిగిలిన స్థలము - 182 అడుగులు, దక్షిణం : బాలయ్య నగర్ కు చెందిన ప్లాట్లు - 72 అడుగులు, పడమర : గాదె సుందరరామిరెడ్డి మొదలగున వారి స్థలము -182 అడుగులు, ఉత్తరం : పలనాడు రోడ్డు - 72 అడుగులు. ఈ హద్దులమధ్య 1456 చ.గ.లకు సమానమైన 1217.21 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము నందలి 29.02 చ.గ.లు = 24.26 చ.మీ.లు విస్తీర్ణం గల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు స్థలముతో పాటు సాధారణ (మిడ్-సైజ్) కారు పార్కింగ్ ఏరియా హక్కుతో కలిపి. షెడ్యూలు "బి" : 1456 చ.గ.లు (ఈ అగ్రిమెంట్ ప్రకారం పైన తెలిపిన ఎ-షెడ్యూలు నందలి తెలిపిన ఆస్తి) లోని 29.02 చ.గ.లకు సమానమైన 24.26 చ.మీ.లు మరియు "వైష్ణవి టవర్స్" (నిర్మించుటకు ప్రతిపాదించబడిన) మూడవ అంతస్థులోని (అనగా స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్) 910 చ.అడుగులు (కామన్ ఏరియా మినహాయించి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు నిర్మించుటకు ప్రతిపాదించిన దానిలో కేటాయించబడిన సాధారణ కారు పార్కింగ్ (మిడ్-సైజ్) తో గల ఫ్లాటు నెం.406 నకు హద్దులు : తూర్పు : వైష్ణవి టవర్స్ యొక్క ఓపెన్ ఏరియా, దక్షిణం : ఫ్లాటు నెం.406 మరియు 407 & లిఫ్ట్ కు మధ్య గల ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాటు నెం.406 మరియు 403 లకు మధ్య గల కామన్ కారిడార్, ఉత్తరం : 406 మరియు 405 లకు మధ్య గల ఓపెన్ టు స్కై. లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.241459,80.034129	రూ. 20.00 లక్షలు	రూ. 2.00 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.15-02-2024, ఉదయం గం.11-00 ల నుండి మధ్యాహ్నం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

3) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ శ్రీ హనుమాన్ కాటన్ ఎంటర్ ప్రైజెస్ (ఖాతా నెం.0195008700011543 & 019500IL00000215)

ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ కటకంశెట్టి శంకర్, తండ్రి : శ్రీ వీరయ్య, 4-5-32-53/4, విద్యానగర్, 1వ లేన్, ఉత్సవ్ గార్డెన్స్ దగ్గర, గుంటూరు - 522007.
హామీదారు : కె.రమాదేవి, జి.రజనీకాంత్ బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500)
డిమాండ్ నోటీసు తేది : 17-02-2022 ప్రకారం తేది.31-12-2023 నాటికి బకాయి రూ.1,11,03,561.67 పై. (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల మూడు వేల ఐదు వందల అరవై ఒక్క రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే) మరియు తేది.01-01-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనత తేది : 02-06-2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 24-01-2024, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

ఇ-వేలం తేది, సమయం 25-01-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.లక్షలలో	బయానా (ఇఎమ్‌డి) రూ.లక్షలలో
దాక్యుమెంట్ నెం.2627/1999, తేది.05.08.1999 ప్రకారం శ్రీ కటకంశెట్టి శంకర్, తండ్రి : లేటు కె.వీరయ్య గారి పేరున గల ఆస్తి : చిలకలూరిపేట, పురుషోత్తపట్నం వద్ద డి.నెం.357/3ఎ లోని 0.77 సెంట్లు విస్తీర్ణం మరియు డి.నెం.357/2బిలోని 0.06 సెంట్లు మొత్తం 0.89 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ భూమి నందు ఎ.0.20 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : తూర్పు : డొంక, దక్షిణం : గనిపిశెట్టి సూర్య నారాయణ గారికి అమ్మిన భూమి, పడమర : తోట అనంతమ్మ గారి భూమి, ఉత్తరం : గనిపిశెట్టి శివనాగేంద్రం గారికి అమ్మిన భూమి.	రూ. 39.00 లక్షలు	రూ. 3.90 లక్షలు
దాక్యుమెంట్ నెం.2628/1999, తేది.05.08.1999 ప్రకారం శ్రీ కటకంశెట్టి రమాదేవి, భర్త : శ్రీ కటకంశెట్టి శంకర్ గారి పేరున గల ఆస్తి : చిలకలూరిపేట, పురుషోత్తపట్నం వద్ద డి.నెం.357/3ఎ లోని 0.77 సెంట్లు విస్తీర్ణం మరియు డి.నెం.357/2బిలోని 0.06 సెంట్లు మొత్తం 0.89 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ భూమి నందు ఎ.0.20 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : తూర్పు : డొంక, దక్షిణం : గనిపిశెట్టి శివనాగేంద్రం గారికి అమ్మిన భూమి, పడమర : తోట అనంతమ్మ గారి భూమి, ఉత్తరం : గనిపిశెట్టి సూర్య నారాయణ గారికి అమ్మిన భూమి.	రూ. 39.00 లక్షలు	రూ. 3.90 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.25-01-2024, ఉదయం గం.11-00 ల నుండి సా. గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం : విజయవాడ, తేది : 03-01-2024 — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్